**‘Sakshi’ Telugu Daily Published a News Story on WAGE THEFT on 03.11.2020 in its Nirmal District Tabloid in Telangana State, India.**

**Please find a brief translation in English in the next page**



# గల్ఫ్ గాయం!



ఏడాదిపాటు ఒమన్‌లోని అల్ టుర్కి కంపెనీలో పనిచేసిన. జీతం రూ.15వేలు(ఇక్కడి ప్రకారం). మొదట్లో బాగానే ఉంది. తర్వాత రెండు, మూడు నెలలకోసారి జీతాలిచ్చింన్రు. తిండి కూడా సరిగా పెట్టలేదు. ఒకే గదిలో 30 మందిని ఉంచిన్రు. కరోనా సమయంలో ఓ రోజు మీ దేశం విమానాలు నడుస్తున్నయ్ పోయిరండ్రి.. అన్నరు. జీతం, బోనస్, సెటిల్‌మెంట్ల గురించి అడిగితే తర్వాత చూస్తమన్నరు. విమానం టికెట్ ఇచ్చి పంపిన్రు. ఇప్పుడు కంపెనీకి ఫోన్ చేస్తే స్పందనలేదు..' ఇది జిల్లాలోని దస్తురాబాద్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన డి.గంగాధర్ ఆవేదన. ఇలాంటి వ్యథ ఒక్క గంగాధర్ మాత్రమే కాదు ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లిన వేలాది మంది ఎదుర్కొంటున్నారు. అక్కడి కంపెనీలు కరోనా పేరు చెప్పి కనీసం వేతనం, బోనస్ ఇవ్వకుండా ఇంటికి పంపించాయి. చాలా కంపెనీలు రిటర్న్ టికెట్లు ఇవ్వకపోవడంతో ఇంటినుంచి తెప్పించుకున్న డబ్బులతో విమానమెక్కి వచ్చారు.

- ఉపాధికి పోయి.. ఉన్నదీ కోల్పోయి
- జీతాలు, బోనస్‌లు ఇవ్వకుండానే..
- ఇంటికి తిప్పి పంపిన పలు కంపెనీలు
- ఉత్త చేతులతోనే వచ్చిన గల్ఫ్ బాధితులు

**నిర్మల్:** ప్రధానంగా ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి వేల సంఖ్యలో ఎడారి దేశాల బాటపట్టారు. దేశం వెళ్లిన తమవారు ఎంతో కొంత వెనకేసుకొస్తారని ఇక్కడ ఆశగా చూసిన కుటుంబ సభ్యులకు నిరాశే ఎదురైంది. వాస్తవానికి తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు వేతనంతోపాటు - మిగతా 2లో▸

సాక్షి SAKSHI TELUGU DAILY Tue, 03 November 2020
https://epaper.sakshi.com/c/56096622

# ‘గల్ఫ్’ గాయం!

▸మొదటి పేజీ తరువాయి

భోజన వసతినీ కంపెనీలు ఇస్తాయి. అయితే కరోనా సమయంలో నాలుగు నెలలపాటు అన్‌పెయిడ్ లీవ్ పేరిట వారిని వసతి గృహాలకే పరిమితం చేశాయి. కొన్ని కంపెనీలైతే బువ్వ కూడా పెట్టలేదు. మరికొన్ని కంపెనీలు ఇంటికెళ్లండని హుకూం జారీ చేశాయి. వేతనాలు, బోనస్, సెటిల్‌మెంట్లు తర్వాత చేస్తామని పంపించాయి. అయితే వారికి ఇంకా అందకపోవడం గమనార్హం.

**పట్టించుకునేదెవరు..?**

నాలుగు డబ్బులు వెనుకేసుకుందామన్న ఆశతో గల్ఫ్ వెళ్లిన కార్మికులకు నిరాశే మిగిలింది. కొంతమంది చేసిన అప్పులూ తీర్చలేదు. తమ వేతనాలు ఇప్పించాలని కలెక్టర్లకు మొరపెట్టుకున్నా.. ఎవరినుంచీ స్పందన లేదు. పైగా ఆ దేశంలో వేతనం ఇవ్వకుంటే ఇక్కడేం చేస్తాం.. అంటూ నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. కనీసం ప్రభుత్వమైనా పట్టించుకుంటోందా అంటే అదీ లేదు. కొన్ని ఎన్‌జీవోలు కార్మికులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నాయి. అమెరికాకు చెందిన సాలిడారిటీ సెంటర్, శ్రీలంకకు చెందిన లాయర్స్ బియాండ్ బార్డర్స్, ఫిలిప్పీన్స్‌కు చెందిన మైగ్రెంట్స్ ఫోరం ఇన్ ఏషియా సంస్థలు కార్మికులకు వేతనాలివ్వలంటూ డిమాండ్ చేస్తున్నాయి.

**రూ.46వేలు రావాలి..**



ఖతర్ ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ గార్డుగా పనిచేసిన. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీ4ఎస్ కంపెనీలో ఎనిమిది నెలలు పనిచేసిన. కరోనా పేరిట మూడు నెలలు ఖాళీగా ఉంచారు. రెండునెలల వేతనం, బోనస్ ఇవ్వలేదు. కనీసం రిటర్న్ టికెట్ ఇవ్వకుండా ఇంటికి పంపించారు. అన్ని కలిపి రూ.46వేల వరకు రావాలి.

– ఎస్.అనిల్, బోయినపల్లి, సిరిసిల్ల జిల్లా

**వేలమంది నష్టపోయారు..**



ఉపాధి కోసం రాష్ట్రం నుంచి దాదాపు 15లక్షల మంది గల్ఫ్ దేశాలకు వెళ్లారు. వారిలో చాలామంది వేతన కోతకు గురయ్యారు. చాలా కంపెనీలు కనీసం స్వదేశానికి వెళ్లేందుకు టికెట్లు కూడా ఇవ్వలేదు. వీరు ఇంటి నుంచి డబ్బులు తెప్పించుకుని వచ్చారు.

– పి.స్వదేశ్,
ప్రవాసీమిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

**అక్కడి లేబర్ కోర్టుల ద్వారా..**



రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లిన చాలామందికి అక్కడి చట్టాలు, తమకు లభించే పరిష్కార మార్గాలపై అవగాహన లేదు. ఇలాంటి వారిని చైతన్య పర్చే ప్రయత్నం చేస్తున్నాం. వేతన కోతలపై పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా అక్కడి లేబర్ కోర్టులలో కంపెనీలపై పోరాడేందుకు సిద్ధం చేస్తున్నాం.

– మంద భీంరెడ్డి,
ఇమ్మిగ్రెంట్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు

సాక్షి SAKSHI TELUGU DAILY Tue, 03 November 2020
https://epaper.sakshi.com/c/56099611

Mr. Rasam Sridhar (+91 90102 00538), Staff Reporter, 'Sakshi' Telugu Daily, Nirmal District in Telangana wrote a news story on WAGE THEFT. The news titled 'Gulf Gaayam' (Gulf Wound) was published on 03.11.2020.

Thousands of workers from Northern Telangana (Erstwhile Districts of Nizamabad, Adilabad and Karimnagar) migrated to Gulf counties in search of livelihood. Family members of the migrants were disappointed as the dreams were shattered. Workers were forced to go on unpaid leave. Some of these debts are not cleared. Indian Govt should intervene and negotiate with the Gulf Govts to settle the end of service benefits and pending wages. Some NGOs, Solidarity Center, Lawyers Beyond Borders and Migrant Forum in Asia are supporting the migrants to claim their rights.

"About 15 Lakhs (1.5 Million) workers from Telangana State migrated to Gulf countries. Many of them were affected by the wage cut. Most of the companies did not even provide air tickets to go back to their home countries. Some migrants in the Gulf purchased air tickets with the help of their family members in India." Said, Mr. P. Swadesh, President, Pravasi Mithra Labour Union

"Most of the workers don't know about the Gulf laws and solutions. We are creating awareness among them to get their rights. We are trying to provide legal assistance to the returnee migrants who lost their wages. We will take Power of Attorney (POA) from migrants and will file the cases in Labour Courts in Gulf countries." Said Mr. Mandha Bheem Reddy, President, Emigrants Welfare Forum.

**Mr. Davanapelly Gangadhar** (45) of Kalleda village, Dasthurabad Mandal, Nirmal District, Telangana State worked with M/s. Al Tasnim Enterprises LLC, Muscat, Oman. Emigrant Clearance granted for Oman by Protector of Emigrants (POE), Mumbai on 05.07.2019. He lost his job due to the Corona pandemic. He came back to India on 18.08.2020. As per records his employer / company name is mentioned as M/s. Al Tasnim Enterprises LLC. But he said the company's name as Al Turki Enterprises LLC.

The returnee migrant Mr. Davanapelly Gangadhar said that, "I worked for one year in Al Turki Company in Oman. I got a monthly salary of INR 15,000. It was fine in the beginning. Later they paid the salary once in two, three months. The food was not provided properly. They accommodated 30 people in one room."

"One fine morning in the Corona times the company management told us that flights are operational to your country and you can go and come back after some time. They provided air ticket. We asked for a settlement of bonus and end of service benefits (EOSB), but they told us that they will settle later. We are calling the company over phone regarding settlement of EOSB, but not responding properly," Mr. Davanapelly Gangadhar added.

**Mr. Sambu Anil** (26) of Korem Village, Boinpalli Mandal, Rajanna Sircilla District, Telangana State worked with M/s. G4S Bin Omran, Doha, Qatar. Emigrant Clearance granted for Qatar by Protector of Emigrants (POE), Thiruvananthapuram on 19.12.2019. He came back to India on 19.07.2020.

"I worked as a Security Guard in G4S Company  for 8 months and I was posted at Qatar Airport. No work for 3 months in Corona period. 2 months' salary and EOSB not paid and not even provided return air ticket. The company should pay me INR 46,000." Said Mr. Sambu Anil.

* * *